# బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ ప్రగతిబాట

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



గుండ్లమర్పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి, నవంబర్ 4 : బీఆర్ఎస్‌పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పిల్లిగుండ్ల, గుండ్లమర్పల్లి, నర్సాపూర్ గ్రామాల్లో మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతిబాటన నడిపించింది సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఏదో ఒక పథకం ప్రతి పేదోడి ఇంటికి చేరిందని తెలిపారు.. రాష్ట్రం రాకముందు గ్రామాలు ఎలా ఉన్నాయో, ఎలాంటి బాధలు పడ్డామో అందరికీ తెలుసని, రాష్ట్రం ఏర్పడ్డకా పల్లెలన్నీ ప్రగతిబాటన పయనిస్తున్నాయన్నారు. మిషన్ భగీరథ నీటితో గ్రామా ల్లో నీటి గోస తీర్చిన గులాబీ పార్టీని గుండెల్లో పెట్టుకుని కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం పిల్లగుండ్ల గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్ గుప్తా, బట్టు రమేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ యాద య్య, జిల్లా పబ్లిక్‌వాయిస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు పాండు, శివకుమార్, పుష్పలత, సుధాకర్ రెడ్డి, నాయకులు పెద్ది అంజయ్య, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్యేగా ఆనంద్‌ను గెలిపించుకుని వికారాబాద్ నియోజక వర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. శనివారం మండలంలోని రొంపల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాల గురించి వివరించారు.



గుండ్లమర్పల్లి ర్యాలీలో బీఆర్ఎస్ శ్రేణులు..

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రొంపల్లిలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సబిత

## రెండోరోజు ఒక నామినేషన్ దాఖలు

### ఇప్పటివరకు నాలుగు నియోజకవర్గాల్లో 6 నామినేషన్లు

వికారాబాద్, నవంబర్ 4, (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లకు సంబంధించి రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు అయ్యింది. తాండూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఒక నామినేషన్‌ను దాఖలు చేశారు.జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం ఆరు నామి నేషన్లు దాఖలయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గానికి ఇద్దరు నామినే షన్లు, పరిగి నియోజకవర్గానికి ఇద్దరు, కొడంగల్ నియోజకవర్గంలో ఒకరు, తాండూరు నియోజకవర్గం నుంచి ఒక అభ్యర్థి నామినేషన్‌ను దాఖలు చేశారు.

## ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి

బొంరాస్‌పేట, నవంబర్ 4 : ఎన్నికల వేళ పోలీసులు అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలకు భంగం కలుగకుండా విధులు నిర్వహించాలని బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌కు ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమితులైన సీఐ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్‌లో సీఐగా పని చేస్తున్న సీఐ చంద్రశేఖర్‌రెడ్డిని బొంరాస్‌పేటకు ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఎస్పీ నియమించారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బందితో సమావేశమై ఎన్నికల సందర్భంగా నిర్వహించే విధుల విషయంలో తగిన సూచనలు ఇచ్చారు. ఎన్నికల నిబంధనలు, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పోలీసులు పని చేయాలని సూచించారు.

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

బొంరాస్‌పేట, నవంబర్ 4: జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలకు దుద్యాల మండలంలోని చెట్టుపల్లితండాలోని కేజీబీవీ విద్యార్థినులు ఐదుగురు ఎంపికయ్యారని ఎస్‌వో రాధిక తెలిపారు. పరిగిలోని న్యూ బ్రిల్లియంట్ పాఠశాలలో శనివారం నిర్వహించిన 67వ స్కూల్ గేమ్స్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో 14 ఏళ్లలోపు బాలికల విభాగంలో కేజీబీవీకి చెందిన వైశాలి, నవిత, సోనాలి, సోని, సీహెచ్.సోని, శిరీషలు మంచి ప్రతిభ చూపడంతో జోనల్‌స్థాయికి ఎంపికయ్యారని రాధిక తెలిపారు. విద్యార్థినులు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎంపీ రంజిత్‌రెడ్డిపై విమర్శలు సరికాదు

వికారాబాద్, నవంబర్ 4 : చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు భూమొళ్ల కృష్ణయ్య, వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు గయాజ్ శనివారం వేర్వేరు ప్రకటనలో కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఎంపీ రంజిత్ రెడ్డి మచ్చలేని నాయకుడిగా పేదలకు, పార్టీలకతీతంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే గొప్ప నాయకుడన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న అలాంటి నాయకుని పై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

## తనిఖీల్లో నగదు పట్టివేత

కులకచర్ల, నవంబర్ 4 : కులకచర్ల మండల కేంద్రంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పోలీసుల తనిఖీల్లో కులకచర్ల గ్రామానికి చెం దిన అంజిలయ్యకు చెందిన రూ. 3,60,000 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీశైలం తెలిపారు. కులకచర్ల స్టేట్ బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకొని వచ్చినట్లు అంజిలయ్య తెలియజేయగా వాటికి సంబంధించిన పత్రాలను చూయించాలని తెలిపారు. దీనికిగాను డబ్బులను జిల్లా ఎన్నికల అధికారికి అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది ఖాజా, అంజి, లక్ష్మణ్, ప్రవీన్, శ్రీను పాల్గొన్నారు.

## 26 లీటర్ల మద్యం స్వాధీనం

మర్పల్లి, నవంబర్ 4: మండలంలోని కొత్లాపూర్ గ్రామంలో శనివారం కిరణా షాపులను తనిఖీ చేయగా ఓ షాప్‌లో 26 లీటర్ల మద్యం లభించినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు 130 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 12 కేసులు చేసినట్లు ఆయన తెలిపారు..

## చెక్‌పోస్టు తనిఖీ

మర్పల్లి, నవంబర్ 4: వికారాబాద్, పరిగి నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారి మునీష్ రజని శనివారం మండలంలోని కొంషట్‌పల్లి చెక్‌పోస్టును సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం, డబ్బు రవాణా జరుగకుండా చూడాలని, పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట డీఎస్పీ నర్సింహులు, మోమిన్ పేట్ సీఐ అంజనేయులు, ఎస్సై శ్రీధర్ రెడ్డి ఉన్నారు.



# రోహిత్‌రెడ్డికే బీసీల మద్దతు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అరుణ్‌కుమార్

తాండూరు, నవంబర్ 4: ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికే బీసీలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కుమారుడు డాక్టర్ అరుణ్‌కుమార్ ప్రకటించారు. శనివారం తాండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ముందెన్నడూ లేని విధంగా తాండూరు అభివృద్ధికి, యువత సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. యువతను చైతన్యం చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు ఆర్థిక సాయం, కార్మికులు, డ్రైవర్లకు ప్రమాద బీమా కల్పించి విద్యార్థులకు ఉచిత పాసులతో పాటు నాణ్యమైన విద్య అందించుటకు సహాయం చేస్తున్న రోహిత్ రెడ్డికి పార్టీలకు అతీతంగా ప్రచారం చేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉన్నదన్నారు. చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌తో పాటు కుల గణన, జన గణన చేపట్టాలని బీజేపీ, కాంగ్రెస్‌ను కోరితే పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేయూతనిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలతో బీసీలకు లాభం లేదన్నారు. ఆరవై ఏండ్లుగా ఏమీ చేయని కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు బీసీలకు మేలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. మొదట కేంద్ర ప్రభుత్వం ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలని డిమాండ్ చేశారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి బీసీల డిమాండ్లను గుర్తించి సేవలు చేయడం అభినందనీయమన్నారు. రెండు ఎకరాల స్థలంలో రూ.2 కోట్ల నిధులతో తాండూ రులో బీసీ సమీకృత భవన నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమన్నారు. అర్హులైన బీసీలకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవడం సంతోషంగా ఉం దన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజుగౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కులవృత్తులకు మంచి గౌరవం లభిస్తున్నదన్నారు. బీసీల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చారని తెలిపారు. మత్స్య, నేత, గీత, యాదవ, రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వకర్మ, అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలను ఆదుకున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీసీలకు అండగా నిలిచిన ప్రభు త్వానికి బీసీలు అండగా నిలవాలని కోరారు. తాండూరు అభి వృద్ధి, ప్రజా సంక్షేమంకు నిరంతరం సేవకుడిలా పనిచేస్తున్న రోహిత్‌రెడ్డికి బీసీ సంఘం ప్రతినిధులు స్వచ్ఛందగా మద్దతు తెలుపడం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు రాజ్‌కుమార్, షుకూర్ ఉన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కులకచర్ల, నవంబర్ 4: శ్రీరామలింగేశ్వర డిగ్రీ కళాశాలలో వృత్తివిద్యా కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి అబీబ్‌హైమద్, కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి అన్నారు. శనివారం కులకచర్ల మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన వృత్తి విద్యాకోర్సులో భాగంగా టైలరింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ నేర్చుకునే యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థి కళాశాల అభివృద్ధి కోసం రూ. ఐదువేలు విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మంజుల, ప్రాథమిక పాఠశాల ఆముదాల గడ్డ ఉపాధ్యా యురాలు అపర్ణ, వృత్తి విద్యాకోర్సు ట్రైనర్ సాయి భరత్‌కు మార్ గౌడ్ పాల్గొనగా కళాశాల వైస్‌చైర్మన్ శ్రీనివాస్, కళాశాల కార్యదర్శి అజయ్ కుమార్, కోశాధికారి రమేశ్ యువతను అభినందించారు.

## ఆకట్టుకున్న ప్రదర్శన...



రాకమచర్ల వెంకటదాసు జీవి సంకీర్తన సాహిత్యంపై ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

వికారాబాద్/పూడూరు, నవంబర్ 4 : పూడూరు మండలం పెద్దఉమ్మెంతల తిరుమలనాథ స్వామి ఉత్సవాలలో భాగంగా రాకమచర్ల వెంకట దాసు జీవితం – సంకీర్తన సాహిత్యం అనే అంశం పై సాహిత్య సాంస్కృతిక వేదిక వికారా బాద్ ఆధ్వర్యంలో సాహితీ సదస్సు జరిగింది. ప్రధాన వక్తలుగా డా. మున్నూరు రాజు, పోలె విశ్వనాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో జన్మించిన వెంకట దాసు ఉమ్మెంతల కేంద్రంగా సుమారు లక్ష కీర్తనలు రాశాడని ప్రస్తుతం ఐదు వందలు మాత్రమే లభిస్తున్నాయన్నారు. ఈ కీర్తనలపై అధ్యయనం చేయాల న్నారు. అనంతరంవేంకటదాసార్యుల జీవిత ఘటనల ఆధారంగా రూపకం ప్రదర్శించారు. పాత్రధారుల అభినయం విశేషంగా ఆకర్షించి చూపరులను ఆకట్టుకున్నారన్నారు. ఉమ్మెంతల పీఠాధిపతి వెంకటదాసాచార్యులు, ఆత్మీయ అతిథి శతావధాని మలుగ అంజయ్య, సలహా సభ్యులు యం భాగయ్య, మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టీ. ఆశీర్వాదం, కోశాధికారి మున్నూరు రాజు, సభ సమన్వయకర్త బ్రహ్మశ్రీ శ్రీపాదశర్మ, వక్త పోలె విశ్వనాథం బ్రహ్మశ్రీ సర్వోత్తమ్, ప్రశాంత్ కుమార్ తదితరు పాల్గొన్నారు.